# ఓటమి భయంతో రెండుసార్లు ప్రచారానికి సీఎం రావడం విడ్డూరం: రామకృష్ణ

## కంటోన్మెంట్లో బిజెపి గెలవడం ఖాయం: రామకృష్ణ



కంటోన్మెంట్, మే 9 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ కి ఓటమి భయం పట్టుకుందని బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం మహేంద్ర హిల్స్ లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి గుజరాత్ ఎమ్మెల్యే శంకర్ సింగ్, కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ కంటోన్మెంట్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వంశ తిలక్, బి ఎన్ శ్రీనివాస్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊసరవెల్లిలా రంగులు మార్చే అభ్యర్థిని ఓటర్లు నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు.విశ్వ గురువుగా పేరుగాంచిన ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తోనే నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.నియోజకవర్గంలో కేంద్ర పథకాలే అభివృద్ధికి బాటలు వేసాయని పేర్కొన్నారు. మరోవైపు నియోజకవర్గం అభివృద్ధి కోసం 30 కోట్ల రూపాయల చెల్లించాలి అంటే కెసిఆర్ వెనక్కి తగ్గి, అభివృద్ధిని కుంటూ పరిచారని ఆరోపించారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత కేవలం వర్క్ ఆర్డర్స్ మాత్రమే తీసుకున్నారు, తప్ప మరి ఏమి లేదని వివరించారు.మల్కాజ్గిరి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన ఆయన కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు కేటాయించారో తెలుపాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్లో కాంగ్రెస్ ఓటమి భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి రెండుసార్లు ఎన్నికల ప్రచారం కోసం రావడం విడ్డూరమన్నారు. కొడంగల్ కు మాత్రమే రేవంత్ రెడ్డి సీఎం అని, ఆ నియోజకవర్గ అభివృద్ధికి ప్యాకేజీ ఇచ్చారని ఆరోపించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఓటుకు 5000 రూపాయలు పంచుతున్నారని స్పష్టం చేశారు. ఎన్నికల్లో డబ్బులు పంచితే బిజెపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నుండి తప్పుకుంటామని సవాల్ విసిరారు. మల్కాజ్గిరి పార్లమెంట్, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు. సమావేశంలో బిజెపి నాయకులు బిఎన్ శ్రీనివాస్, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## మెదక్ పార్లమెంట్లో కాంగ్రెస్ హవా

### ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు తథ్యం

వాయిస్ టుడే మే 9 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలో పాములపర్తి గ్రామంలో గడపగడప ప్రచారం చేయడం జరిగింది బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం ఒక బీసీ వర్గానికి చెందిన యువ కిరీటం నీల%శీ% మధు ముదిరాజు గారి ఎంపీ అభ్యర్థిగా గెలిపించడం కోసం బీసీ వర్గానికి చెందిన ప్రతి ఒక్క ముదిరాజ్ ప్రజలు నీలం మధు ముదిరాజ్ గెలుపుకి మద్దతుగా ఉండాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటూ తనను ఎంపీగా చేసి పార్లమెంట్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ఎదిరించే విధంగా తమ సామాజిక వర్గానికి అన్ని విధాలుగా తోడుంటూ పేదల పక్షాన చేయూతగా నిలబడుతూ ఎంగేజ్ డైనమిక్ లీడర్ గా ఎదగాలని కోరుకుంటూ తనకు మద్దతుగా పాములపర్తి గ్రామంలో ఈరోజు ప్రతి ఇంటి గడపకి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాములపర్తి గ్రామకాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ తాండ కనకయ్య గౌడ్ పాములపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు క్రాంతి కుమార్ యూత్ కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ డి బాలకృష్ణ వార్డ్ మెంబర్లు చిగురుపల్లి నాగరాజు మంగి కిషన్ లక్ష్మణ్ సుధాకర్ గౌడ్ పరమేష్ శరదని శేఖర్ దేగల స్వామి వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



## బోడుప్పల్ ప్రచారంలో "హస్తం" జోరు..!

### 4,5,17డివిజన్లలో ఇంటింటికి ప్రచారం..!

### సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయం..!

వాయిస్ టుడే న్యూస్, మే 09 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 4, 5,17 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచారం జెడ్ స్పీడ్ లో సాగింది.ఈ ప్రచారంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, %శ్రీ%4వ డివిజన్ కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, డివిజన్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, పార్లమెంటులో తెలంగాణ గొంతుకను వినిపించేందుకు హస్తం గుర్తుకు ఓటేసి మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న మహిళా మణి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసార్ల బీరప్ప,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, డివిజన్ల కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నెంబర్ 2 గ్రౌండ్ బహిరంగ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 9 2024 (వాయిస్ టుడే) : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక ఏఎం సి క్రీడా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరయ్యారు. అక్కడేలాగా నియోజకవర్గం ఉందని అన్నారు, ఇప్పటికి బెల్లంపల్లి పట్టణంలోని పలు వార్డులలో రోడ్లు మురికి కాలువలు లేవన్నారు, భూకబ్జాలు మాత్రం విపరీతంగా ఉన్నాయని అన్నారు, ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు వాళ్ల అనుచరులు కబ్జాలు చేసారని అన్నారు, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో, బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడం వాళ్లకు అలవాటుగా మారిందని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాకా వెంకట్ స్వామి మంత్రి గా పనిచేసిన సమయంలో పెన్షన్ స్కీమ్ తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది ఏళ్ళు గా బి ఆర్ ఎస్ పార్టీ అధికారం లో ఉండి రేషన్ కార్డులు జారీ చేయలేదని ఏద్దేవా చేసారు,పార్లమెంట్ ఎన్నికల్లో దేశం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచి, రాహుల్ గాంధీ ప్రధాని అయి అధికారంలోకి రాగానే, అటు కేంద్రం నుండి, ఇటు రాష్ట్రం నుండి నిధులు తీసుకువచ్చి బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని డబ్బులు సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడమే లక్షంగా రాజకీయాల్లోకి వచ్చామని అన్నారు , పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డంవంశీ కృష్ణ కి మీ అమూల్య మైన ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్ లు పట్టణ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలి: కొయ్యల ఏమాజి



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 9 2024 (వాయిస్ టుడే) : పేద ప్రజలకు ఉపాధి కావాలంటే ఈ నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గా పోటీ చేస్తున్న గోమాస శ్రీనివాస్ ను దేశ భవిష్యత్తు కోసం భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కన్నెపల్లి, సర్జాపూర్ గ్రామాల్లోని ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు.మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రామయ్య యాదవ్, సర్పంచ్ పుల్లూరి రాజయ్య తో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు నరేంద్ర మోడీ కూలీ పెంచి నిధులు ఇస్తున్నారని తెలిపారు. వంద రోజులు పని కల్పించి రోజూ 321 రూపాయల కూలీ ఇస్తున్నారని తెలిపారు. పేదలకు ఉచితంగా ప్రతి నెల ఐదు కిలోల బియ్యం ఇస్తున్నారని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించిన ఘనత నరేంద్ర మోడీ కే దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రామయ్య యాదవ్, కన్నెపల్లి సర్పంచ్ పుల్లూరి రాజయ్య, కేశవ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్దన్, సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, ఉప్పుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కడియం కావ్య గెలుపును ఆకాంక్షిస్తూ.. NSUI అధ్వర్యంలో ధర్మారంలో ప్రచారం

ధర్మారం: లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భగంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపును ఆకాంక్షిస్తూ.. NSUI అధ్వర్యంలో ఉదయం ధర్మారం లో ప్రచార కార్యక్రమ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో 16 వ డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్ కుమార్, 16వ డివిజన్ బిసి సెల్ అధ్యక్షులు పిట్టల అనిల్, ధర్మారం గ్రామ అధ్యక్షులు జన్ను రాజు, NSUI జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం నితిన్ , ముఖ్య నాయకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, NSUI% నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎసకు ఒక్కటీరాదు.. 3చోట్ల బీజేపీతో పోటీ: మంత్రి ఉత్తమ్

### రాజ్యాంగాన్ని మార్చేందుకే 'ఇస్ బార్ చార్ సౌ' నినాదం
### రిజర్వేషన్లను ఎత్తేయాలని చూస్తున్న బీజేపీ: పొన్నం, శ్రీధర్

హైదరాబాద్, గోదావరిఖని/ హుస్నాబాద్, మే 9:: లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17సీట్లలో 13సీట్లు కాంగ్రెస్ పార్టీనే గెలవబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటూ రాదన్నారు. 3సీట్లలో బీజేపీతో, ఒక్క సీటులో ఎంఐఎంతో తమకు పోటీ ఉంటుందని తెలిపారు. నల్లగొండ లోక్‌సభ సీటులో అత్యధిక మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎసలు జనాలను మోసం చేసి మళ్లీ గెలవాలని చూస్తున్నాయని, తెలంగాణకు ఏం చేశారో ప్రధాని మోదీ చెప్పాలన్నారు. రిజర్వేషన్ల రద్దుపై బీజేపీ వాళ్లు చాలాసార్లు మాట్లాడారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆ పార్టీ నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా కరెంటు పోవడంలేదని, గతంలోకంటే నాణ్యమైన కరెంట్‌ను అందిస్తున్నామన్నారు. ఎన్నికలుకాగానే అర్హులకు రేషన్ కార్డులిస్తామని, ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామన్నారు. పంట నష్టపోయిన రైతులనూ ఆదుకుంటామని చెప్పారు. బీజేపీ 'ఇస్ బార్ చార్ సౌ' నినాదంతో ఎన్నికలకు వస్తోందని, పూర్తిస్థాయి మెజారిటీ సాధించడం ద్వారా రాజ్యాంగాన్ని మార్చడమే ఈ నినాదం వెనుకున్న ప్రధాన ఉద్దేశమని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. గురువారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీకి అదాని, అంబానీలతో సంబంధం ఉందని మోదీ ఆరోపిస్తున్నారని, ఆయన దగ్గరే కేంద్ర ప్రభుత్వం, వ్యవస్థలు ఉన్నాయని, అవన్నీ పని చేయడం లేదా అని ప్రశ్నించారు. రాహుల్ నీతివంతమైన నాయకుడని, ఆయన కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని కొనియాడారు.




## గులాబీ అధినేతపై గులాబీలు కురిపిస్తున్న ఎర్రవల్లి గ్రామస్తులు

వాయిస్ టుడే మే 9 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) కరీంనగర్ బిఆర్ఎస్ లోక్ సభ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు కు మద్దతుగా రోడ్ షో కు బయలుదేరిన గులాబీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి తన వ్యవసాయ క్షేత్రం నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కెసిఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి మీదుగా కరీంనగర్ రోడ్ షో కు బయలుదేరారు. ఎర్రవల్లి గ్రామ బిఆర్ఎస్ ముఖ్య నేతల ఆధ్వర్యంలో గ్రామ మహిళలు మంగళ హారతులు ఇస్తూ ఘనంగా స్వాగతం పలికారు.గుమ్మడికాయలతో దిష్టి తీసి గులాబీ అధినేతను ఘనంగా సాగనంపారు. కార్యక్రమం అనంతరం బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథమైన బస్సులో కరీంనగర్ కు బయలుదేరారు.కరీంనగర్ రోడ్ షో మీటింగ్ లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. భారీ మెజారిటీతో బిఆర్ఎస్ లోక్ సభ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రజలను కోరారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



రామకృష్ణాపూర్ మే 9 (వాయిస్ టుడే) విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన ఘటన రామకృష్ణాపూర్ పట్టణ పరిధిలోని కోటేశ్వరరావు పల్లె గ్రామపంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది. గురువారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో పొలంలోని మెయిన్ వైర్ లైన్ తెగిపడింది. కనవేన కుమార్ కు చెందిన పాడి గేదెను మేతకు తీసుకువెళ్లగా పొలంలో తెగిపడిన మెయిన్ లైన్ విద్యుత్ తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. సుమారు ఈ గేదె విలువ 90.000 రూ. ఉంటుందని తన కుటుంబ పోషణకు గేదె మాత్రమే జీవనాధారమని గేదె మరణించడంతో కుటుంబ సభ్యులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గాండ్ల సమ్మయ్య



రామకృష్ణాపూర్ మే 9 (వాయిస్ టుడే) రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఇంచార్జ్ గా కొనసాగిన సీనియర్ నాయకుడు గాండ్ల సమ్మయ్య గురువారం చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, రఘునాథరెడ్డి, అబ్దుల్ అజీజ్, క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జంగం కళ ,వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి పాల్గొన్నారు.